# Mother Tongue Day Celebrated at Dravidian University

తేది: 20.02.2020

ద్రావిడ విశ్వవిద్యాలయంలో మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గురువారం భాషల శాఖ పీఠాధిపతి ఆచార్య ఎన్.సుశీల ఆధ్వర్యంలో వర్సిటీ ఎమెనో భవనంలో మాతృభాషా దినోత్సవ సభను నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వర్సిటీ ఉపాధ్యక్షులు **ఆచార్య జి.లోకనాథరెడ్డి** మాట్లాడుతూ.... మాతృభాషను గౌరవించడం అంటే తల్లిని గౌరవించుకోవడం అని, ఎప్పుడైతే తల్లిని గౌరవించుకుంటామో అపుడే సమాజంలో బాధ్యతాయుతంగా మెలుగుతామని అన్నారు. మాతృభాషను, మాతృదేశాన్ని ఎవరూ విస్మరించకూడదని అన్నారు. అదేవిధంగా మాతృభాషలో ప్రావీణ్యం సంపాదిస్తే ఇతర భాషల్లో కూడా ప్రావీణ్యతను పొందడానికి అవకాశం ఉంటుందన్నారు. ఇంటగెలిచి రచ్చగెలుచు అనే సామెత ఆధారంగా మన భాషలో నైపుణ్యాన్ని వృద్ధి చేసుకుంటే ఇతర భాషలపై పట్టు సాధించవచ్చని అన్నారు. ద్రావిడ విశ్వవిద్యాలయంలో ప్రతి భాషా శాఖ తమదైన శైలిలో సమాజాన్ని ముందుకు తీసుకుపోయేవిధంగా కోర్సులను ఇప్పటికే ప్రకటించామని, వీటిని మరింత ఎక్కువ మందికి ఉపయోగపడేలా చూడాలన్నారు. యునెస్కో వారి ఆదేశానుసారం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21వ తేదీని అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు.

రిజిస్ట్రార్ ఆచార్య టి.అనురాధ మాట్లాడుతూ... చిన్నపిల్లల్లో మాతృభాషపైన అవగాహన కల్పించడం అనే అంశం ప్రస్తుత సమాజంలో అత్యంత ఆవశ్యకతమైన అంశమని అన్నారు. చాలా పదాలు పిల్లలు ఆంగ్లంలో ఉచ్ఛరిస్తున్నారని, వాటికి సరియైన తెలుగు పదాలు వాడడం కష్టతరం అవుతోందని అభిప్రాయపడ్డారు.

తెలుగు శాఖాధ్యక్షులు డా.ఎ.కె.వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ... బోధనా మాధ్యమం మాతృభాషలో ఉండాలా..? లేక ఆంగ్ల భాషలో ఉండాలా..? అనే అంశంపై ప్రభుత్వం, నిపుణులు, తల్లిదండ్రులు అందరూ చర్చించి నిర్ణయం తీసుకుని మాతృభాషకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య డి.శ్రీనివాస్‌కుమార్, బెనారస్ విశ్వవిద్యాలయ ఆచార్యులు బూదాటి వెంకటేశ్వర్లు, రిటైర్డ్ ఆచార్యులు ఎస్.రామలింగం, డా.ఆర్.దైవదత్తం, డా.శివకుమార్, డా.విష్ణుకుమరన్, డా.దుర్గాప్రవీణ్, డా.శ్రీకుమార్, బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.


DRAVIDIAN UNIVERSITY
Srinivasavanam, Kuppam, Andhra Pradesh
Mother Tongue Day
Celebration On
Prof. T. ANURADHA
Registrar, Dravidian University
Prof. S. Ramalingam
Na Subbureddiar 100 Education Trust, Chennai
Prof. Budati Venkateshwarlu
Banaras Hindhu Vishwa Vidyalaya, Varanasi
Prof. S. Ramalingam
Prof. T.Anuradha
Prof. G. Lokanadha Reddy
Prof. D. Srinivasa Kumar


DRAVIDIAN UNIVERSITY
Srinivasavanam, Kuppam, Andhra Pradesh
Mother Tongue Day
Prof. D. Srinivasa Kumar


INAUGURATION
Chief Guest
Guest of Honour
Prof. T. ANURADHA
Special Invitee
Prof. S. Ramalingam